# GOVERNMENT DEGREE COLLEGE CHODAVARAM


# NEWSLETTER

## GST 2.0- Super GST Super Savings Celebrations

**6-10-2025**

**The College celebrated GST 2.0 – Super GST Super Savings with great enthusiasm by organizing a series of awareness activities for students, staff, and the public. The objective of the program was to create awareness about the significance of GST in the nation's economic growth and to involve students in meaningful learning experiences. A 40 minute awareness session was organized on 06-10-2025 for staff and students. Smt. B. Pitchamma, Lecturer in Commerce gave the Power point presentation.**




## GST 2.O activities-Rally and Essay writing

**7-10-2025**

The college conducted an awareness rally on GST 2.0, highlighting the significance of the Goods and Services Tax in the nation's economic growth. Students and faculty participated in the rally, which proceeded from the college to the bus stand. The students carried placards and raised slogans to create awareness among the public. The Department of Commerce organized essay writing competitions to encourage students' creativity and artistic expression.





చోడవరంలో సూపర్ జీఎస్టీ పై అవగాహన ర్యాలీ







## GST 2.O activities-poster presentation and elocution

**8-10-2025**

As part of GST 2.0 – Super GST Super Savings, the Department of Commerce organized a poster presentation on 8th October 2025 based on the theme "GST 2.0 – Super GST Super Savings." The event encouraged students to think critically and express their ideas creatively. The posters were displayed in the Commerce classroom to create awareness among other students and faculty members.












## Guest Lecture by Department Of Zoology

**8-10-2025**

**The Department of Zoology organized a guest lecture on "Animal Husbandry Prospects in Zoology" on 8th October 2025. Dr. Sharmilasree, Lecturer in Zoology from V. Madugula, was invited as the resource person for the session. She elaborated on the scope of animal husbandry, emphasizing its role in livelihood improvement and employment generation. The students participated actively and gained valuable insights into the practical applications of the subject.**







## Awareness Program on RTI

**13-10-2025**

**The college organized an Awareness Programme on the Right to Information (RTI) Act on 13th October 2025 as part of its vicennial event series. Dr. T. Radha Krishna, Lecturer in Economics and Public Information Officer (PIO) of the college, explained the purpose of the RTI Act in promoting transparency and accountability in public services. Students and faculty members actively participated and learned about the procedure to obtain information from various government bodies in the country.**



**సమాచార హక్కు చట్టంపై అవగాహన**


చోడవరం, అక్టోబర్13(ఆంధ్రప్రభ) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టం ఆవిర్భావంపై అవగాహన కల్పించారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు 1,2,3 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సును కాలేజీ ప్రిన్సిపల్ పి.కిరణ్ కుమార్ ప్రారంభించారు. 2005లో సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పార్లమెంటు ఆమోదించిందని తెలిపారు. చట్టం వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.మాల్యాద్రి, రత్న భారతి, పిచ్చమ్మ, హెచ్వోడి రాధాకృష్ణ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# Exhibition of Wild Plants Products

**14-10-2025**

**The Department of Botany organized a Wild Plant Products Exhibition on 14th October 2025 to showcase locally collected wild plants and their products. Students prepared and exhibited various specimens, explaining their uses in traditional healing and everyday life. The exhibition promoted awareness of biodiversity and encouraged sustainable use of wild plant resources.**








## వన్య జాతి మొక్కల ప్రదర్శన

ప్రజాశక్తి–చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ విభాగం ఆధ్వర్యాన వన్య జాతి మొక్కల ప్రదర్శన మంగళవారం ఏర్పాటు చేశారు. దీనిని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో పూర్వీకులు ఉపయోగించిన అనేక మొక్కలను, ఆకు కూరలను ప్రదర్శించారు. నల్లేరు, తూటికుర, పొన్నగంటికూర, వెలగ, మారేడు, తంగేడు, నెలవేము, తదితర అనేక మొక్కలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు రేవతిదేవి, మాధవి, మోహన్, గాయత్రి, ఉమా, జ్యోతిష, రమ్య మొదలగు విద్యార్థులు ఈ మొక్కల గురించి వివరించారు.

ప్రదర్శనను తిలకిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు



## డిగ్రీ కళాశాలలో వణ్య జాతి మొక్కల ప్రదర్శన

చోడవరం అక్టోబర్ 14, భారత వసర్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం బోటనీ విభాగం ఆధ్వర్యంలో 'వన్య జాతి మొక్కల ప్రదర్శన'ను ప్రిన్సిపాల్ డా. పి .కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు. వృక్షశాస్త్రము చదువుతున్న విద్యార్థులు అనేక వన్యజాతి మొక్కలను ప్రదర్శించి వాటి ఉపయోగాల గురించి వివరించారు. దీనిలో మన పూర్వీకులు ఉపయోగించిన అనేక మొక్కలను ఆకు కూరలను ప్రదర్శించారు. నల్లేరు తూటికుర పొన్నగంటికూర, వెలగ మారేడు, తంగేడు, నెలవేము మొదలగు అనేక మొక్కలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రేవతి దేవి మాధవి , మోహన్ గాయత్రీ ఉమా జ్యోతిష రమ్య తదితర విద్యార్థులు పాల్గొని మొక్కల గురించి వివరించారు. పూర్వ కాలం నుండి ఉపయోగించిన అనేక మొక్కలను ప్రదర్శించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు మెచ్చుకున్నారు.

# Celebration of World Students' Day- Abdul Kalam Birthday

**15-10-2025**

**World Students' Day was observed on the birth anniversary of Dr. A. P. J. Abdul Kalam on 15th October 2025. Faculty members delivered inspirational talks highlighting his vision, scientific spirit, and dedication to education. The students reflected on the values of discipline, innovation, and service to the nation inspired by his life and contributions.**



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

చోడవరం అక్టోబర్ 15, భారత్ పవర్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం ఏపీజే కలాం జయంతి ప్రపంచ విద్యార్థుల రోజు " కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించారు. అబ్దుల్ కలాం జీవితం పేపర్ బాయ్ జీవితము నుండి రాష్ట్రపతి వరకు ఎదిగారంటే ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని మెలగాలని కిరణ్ కుమార్ తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి , డాక్టర్ రాధాకృష్ణ, డి.మాల్యాద్రి, రామలక్ష్మి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్,సత్యవతి మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం గురించి మాట్లాడమంటే ప్రతి భారతీయుడు గర్వంగా భావించాలని, ఆయన జయంతిని పురస్కరించుకొని "ప్రపంచ విద్యార్థుల రోజు "గా ప్రకటించడం ప్రతి భారతీయుడు గర్వించదగిన రోజు అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, డాక్టర్ మలి బాబు, సిహెచ్ .సుధీర్, డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ కృష్ణారావు ,డాక్టర్ వాసు రాజు,సరస్వతి, రామలక్ష్మి, కోమల,కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్స్ హేమ గణేష్, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

చోడవరం రూరల్, అక్టోబర్ 15(ఆంధ్రప్రభ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు, ప్రపంచ విద్యార్థుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమ రిటీస్ , జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) 1,2,3 ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కాలేజీ ప్రిన్సిపల్ పి.కిరణ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం పేపర్ బాయ్ నుండి మన దేశ రాష్ట్రపతి వరకు ఎదిగారని, అంతేకాకుండా మంచి సైంటిస్ట్‌గా పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డి.మాల్యాద్రి, రత్న భారతి, పిచ్చమ్మ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## Historical Tour

**18-10-2025**

**The Department of History organized a historical tour to Bheemunipatnam and Thotlakonda on 18th October 2025, with the support of the Departments of Economics and Political Science. Third-year B.A. students and faculty visited prominent heritage sites such as Bhimili Beach, Dutch Cemetery, Lighthouse, and the ancient Buddhist monastery at Thotlakonda. The trip provided valuable insights into the cultural, historical, and tourism significance of these sites and enhanced the students' understanding of regional history, ancient trade, and Buddhist heritage.**










# Swarna Andhra Swachha Andhra-Clean Air

**18-10-2025**

As **part of Swarna Andhra Swachha Andhra, a rally emphasizing the theme "Clean Air" was organized by the students and faculty of the college on 18th October 2025. The rally aimed to raise awareness about the importance of clean air and the need to combat pollution for a healthier environment. Students raised slogans promoting environmental cleanliness and sustainable living, inspiring the community to work toward a pollution-free Andhra Pradesh**.






**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛమైన గాలి ర్యాలీ...**

చోడవరం (పబ్లిక్ వ్యూ)అక్టోబర్ 18:చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు " స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛమైన గాలి " ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించగా, ప్రతి విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగంగా "స్వచ్ఛమైన గాలి" కొరకు ప్రకృతిని కాపాడుకోవాలని, కార్యక్రమం సందర్భంగా విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి , ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి,డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, డాక్టర్ మలి బాబు, సిహెచ్ .సుధీర్, డాక్టర్ సంధ్య శ్రీ. డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ కృష్ణారావు ,డాక్టర్ వాసు రాజు, సరస్వతీ, రామలక్ష్మి, కోమల,కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్స్ హేమ గణేష్, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....



**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛమైన గాలి" ర్యాలీ**

చోడవరం ప్రభ న్యూస్ అక్టోబర్ 18 : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు " స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛమైన గాలి " ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించగా, ప్రతి విద్యార్థి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగంగా "స్వచ్ఛమైన గాలి" కొరకు ప్రకృతిని కాపాడుకోవాలని, కార్యక్రమం సందర్భంగా విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి , ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి,డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, డాక్టర్ మలి బాబు, సిహెచ్ .సుధీర్, డాక్టర్ సంధ్య శ్రీ. డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ కృష్ణారావు ,డాక్టర్ వాసు రాజు, సరస్వతీ, రామలక్ష్మి, కోమల,కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్స్ హేమ గణేష్, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## Release of student hand book

**20-10-2025**


**The Principal released the College Handbook, which was distributed to all students on 21st October 2025. The handbook provides essential information on academic regulations, examination procedures, campus facilities, and student support services. The Principal emphasized the importance of the handbook in promoting clarity, discipline, accountability, and transparency among students, ensuring a smooth and well-informed academic experience throughout their college journey.**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్టూడెంట్ హ్యాండ్ బుక్ పంపిణి

చోడవరం అక్టోబర్ 21, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్టూడెంట్ హ్యాండ్ బుక్ 202526 విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యా సంవత్సరమునకు కరికులం, కోకరికులం, ఎగ్రస్ట్రా కరికులం ఆక్టివిటీస్ గురించి ఈ పుస్తకంలో వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హ్యాండ్ బుక్కును పూర్తిగా చదివిన యెడల కళాశాలలో ఉండే పరిస్థితులన్నీ కూడా అవగాహన అవుతాయని, కళాశాలలో ఉన్న అధ్యాపకులు, ఇతర ఫెసిలిటీస్ ను ఉపయోగించుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి,డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, డాక్టర్ మలి బాబు, సిహెచ్ .సుధీర్, వి అప్పలనాయుడు, వెంకటేష్,డాక్టర్ సంధ్యశ్రీ డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మి మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ కృష్ణారావు, సరస్వతీ, రామలక్ష్మి, కోమల,కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్స్ హేమ గణేష్, తదితర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాల విద్యార్థులకు హ్యాండ్ బుక్కుల పంపిణీ

చోడవరం, అక్టోబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం విద్యార్థులకు హ్యాండ్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, కళాశాలలో ఉన్న పరిస్థితులు, పూర్తి వివరాలతో రూపొందించిన హ్యాండ్ బుక్కు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐవీ సత్యవతి, కో-ఆర్డినేటర్ నారాయణమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, రత్నభారతి, పిచ్చమ్మ, కాంట్రాక్టర్లు సుధీర్, అప్పలనాయుడు, మల్లిబాబు పాల్గొన్నారు.

## Awareness Program Internships by CMS labs

**21-10-2025**

**An Awareness Programme on CMS Lab Internship was conducted on 21st October 2025 to guide students on skill development and job-oriented training. S. Usha Srinivas and S. Radha, trainers from CMS Labs, explained the internship opportunities, certification benefits, and future employment prospects available to students. The session encouraged students to participate actively in such career-building initiatives.**




## Nasha Muktha Bharath Abiyan

**22-10-2025**

**S. Somesh, SS ID Coordinator of Green Valley Foundation, delivered a talk on "Nasha Mukt Bharat Abhiyan" under the directions of the Ministry of Social Justice and Empowerment, Government of India, on 22nd October 2025. He addressed the students of the college, emphasizing the severe implications and ill effects of drug abuse. He highlighted the importance of awareness and self-control and suggested practical ways to avoid drug consumption, encouraging students to lead healthy and responsible lives.**



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఐడీ సమన్వయకర్త సోమేష్

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎన్ఎస్ఐడీ సమన్వయకర్త సోమేష్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నషాముక్త భారత్ అభియాన్ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ వారి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన డ్రగ్స్ డిమాండ్ రిడక్షన్ శిక్షణలో భాగంగా కథలు, సామెతలు, మోటివేషన్ క్లాసులతో మాదకద్రవ్యాలకు బానిసైన విద్యార్థులను ఎలా బయటకి తీసుకురావాలో వివిధ ఉదాహరణలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, అధ్యాపకులు మాల్యాద్రి, సత్యవతి, పిచ్చమ్మ, మల్లిబాబు, సుధీర్, అప్పలనాయుడు పాల్గొన్నారు.






## మారక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

చోడవరం, అక్టోబర్ 22 (ఆంధ్రప్రభ ) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మారక ద్రవ్యాలు పై అవగాహన కల్పించారు. జాతీయ సేవా పథకం ( ఎన్.ఎస్.ఎస్ ) 1,2,3 మరియు గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఐ.డి కోఆర్డినేటర్ ఎస్.సోమేష్ మారక ద్రవ్యాలపై అవగాహన కల్పించి దాని వలన జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఐ వి వి సత్యవతి, ఎన్.ఎస్.ఎస్ అధికారులు డి.మాల్యాద్రి, పిచ్చమ్మ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## Visit by AP Model School students, Manchala and Murapaka

**24-10-2025**

**Students from AP Model School and Junior Colleges, Manchala and Murapaka, visited the college on 24th October 2025 as part of their educational tour and industrial visit. They explored the computer labs, science laboratories, and the library, gaining insight into the academic facilities and learning environment of the college.**










## National Unity Day

**31-10-2025**

**The college celebrated National Unity Day on 31st October to commemorate the birth anniversary of Sardar Vallabhbhai Patel. Students and faculty members took the Unity Pledge, and faculty shared inspiring messages highlighting Patel's remarkable contribution to national integration and the importance of collective responsibility in maintaining peace and harmony in society.**



**డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం**

చోడవరం, అక్టోబర్ 31, (ప్రభాతవార్త)

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యత దినోత్సవం" ప్రతిజ్ఞ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జన్మదినం అక్టోబర్ 31న పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ఎన్ఎస్ఎస్ వారి ఆదేశాల మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐవీవి సత్యవతి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్న భారతి, బిచ్చమ్మ విద్యార్థులు ,అధ్యాపకులు చేత "జాతీయ ఐక్యత దినోత్సవ "ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

